క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మధిర: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడి 55 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలతో పాటు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన అన్ని బ్యాచ్‌లను ఆహ్వానించేందుకు కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తల్లాడ: మండలంలో పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. మండలంలోని బాలపేట, అన్నారుగూడెం, బిల్లుపాడు, మిట్టపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, రమేష్, నరసింహారావు, అనంతరాములు, రామప్పారావు, శ్రీను, షేక్ జమాల్ పాల్గొన్నారు.

టీవీఎం పాఠశాల విద్యార్థి ప్రతిభ



సాయి గౌతమ్

మధిర: ఖమ్మంలోని సైన్స్ మ్యూజియంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి పరిశా సీతారత్నం టాలెంట్ టెస్ట్‌లో మధిర టీవీఎం పాఠశాల విద్యార్థి చింతోజు సాయి గౌతమ్ ద్వితీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా మధిర ఎంఈఓ వై.ప్రభాకర్ విద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన టాలెంట్ టెస్టుల్లో విజేతగా నిలిచిన గౌతమ్ 10వ తరగతి పరీక్షల్లో కూడా 10/10జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. గౌతమ్‌ను అభినందించిన వారిలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అహ్మద్ ఖాన్ తదితరులు ఉన్నారు.

కరాటేలో వైరా విద్యార్థుల..



విద్యార్థులను అభినందిస్తున్న సీతారాములు

వైరా: వైరాలోని ప్రాథమిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎల్లో, మెరూన్ బెల్టులు సాధించారు. వైజాగ్‌లో భద్రాద్రి మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపి బెల్టులు సాధించారు. దీంతో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు విద్యార్థులను, మాస్టర్ రఘును అభినందించారు.

గిరిజనులు ఐక్యం కావాలి

వైరా: సేవలాల్ మహారాజ్ స్ఫూర్తితో గిరిజనులు ఐక్యమై తమ హక్కులను సాధించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. సేవలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వైరాలోని సేవలాల్ ఆలయం వద్ద సేవలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. వైరా కేంద్రంగా ప్రభుత్వం సేవలాల్ మహారాజ్ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భీక్యా నాయక్, వెంకటి, రాము నాయక్, రాము, సైదులు, రాంబాబు, రమేష్, పీర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకలు..



సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కల్లూరు: మండలంలోని బత్తుపల్లి గ్రామంలో ఆదివారం బానోత్ సోదరులు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వలస కూలీల వెతలు

పనులు లేక పొరుగు రాష్ట్రానికి..

- నిత్యం ఆటోల్లో ప్రయాణాలు
- ప్రమాదాలు సైతం లెక్కచేయకుండా..
- ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని కూలీల వేడుకోలు



ముష్టికుంట్లలో ట్రాలీ వాహనంలో ఎక్కుతున్న కూలీలు

బోనకల్: పొట్టకూటి కోసం కూలీలు పొరుగు రాష్ట్రాల్లోని ప్రాంతాలకు వెళ్లి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మిర్చి తోటలు లేకపోవడంతో ఆంధ్రా ప్రాంతంలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని లింగాల, రేగులగడ్డ, డబ్బాకుపల్లి, వేములనరం, పోలంపల్లితో పాటు పలు గ్రామాలకు కూలీలు వలస వెళ్తున్నారు. బోనకల్, చింతకాని మండలాల్లోని కూలీలు తెల్లవారుజామున 5 గంటలకు ఆటోల్లో, ట్రాక్టర్లలో వెళ్తున్నారు. గత 2 నెలలుగా కూలీలు పొరుగు ప్రాంతాల పనులకు వెళ్తున్నారు.

దూర ప్రాంతాలకు వలస..

మిర్చి తోటలు వేరేందుకు ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా నిత్యం ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో మిర్చి తోటలు లేకపోవడం, ఉపాదిహామీ పనులు సైతం లేకపోవడంతో రోజుగడవడం కష్టంగా మారి ప్రతిరోజు 100కిలో మీటర్లు మేర ప్రయాణాలు సాగిస్తుంటారు. ఇక్కడ కూలీ రూ.300 ఇస్తే.. అక్కడ రూ.250 మాత్రమే ఇస్తున్నారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న కూలీలు..

దీంతో కూలీలు శ్రమదోపిడీకి గురికావడంతో పాటు కష్టతరంగా ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. బోనకల్, చింతకాని మండలాల్లో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేపట్టడంతో పాటు సుబాబుల్ తోటలను వేయడంతో కూలీలకు పనులు లేకుండా పోయాయి. ఖరీఫ్‌లో వరిసాగు సాగు చేద్దామంటే సాగర్‌జలాల కొరతతో రైతులు వరినాట్లు వేయలేదు. దీంతో కూలీలకు పనులు లేకుండా పోయాయి.

చోటుచేసుకుంటున్న ప్రమాదాలు..

ఉపాధిహామీ పనులు లేకనే పనులు లేకుండా పోయాయని కూలీలు, ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పొగమంచు పట్టడంతో దారి సక్రమంగా కనిపించక పలు వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. ఇటీవల బోనకల్, వత్సవాయి మధ్య కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందగా 23మందికి గాయాలైయ్యాయి. ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగి మంచాలకు పరిమితమయ్యారు. పనిచేస్తేనే గాని పూటగడవని వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లోని కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని వారు కోరుతున్నారు.

సుదూర ప్రాంతాలకు వెళ్తున్నాం..



గత 2 నెలలుగా మా గ్రామంలో కూలీ పనులు దొరక్క ఆంధ్రాలోని పెనుగంచిప్రోలు, రేగులగడ్డ ప్రాంతాల్లోని మిరప కోతకు వెళ్తున్నాం. సుమారు 60 నుంచి 70 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుంది. కూలీ కూడా కేవలం రూ.250 మాత్రమే ఇస్తున్నారు. ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోని ప్రయాణం సాగిస్తున్నాం.

– తూటిపల్లి రమణ, కూలీ, ముష్టికుంట్ల

ఉపాధి పనులు కల్పించాలి..



ఇక్కడ పని దొరికితే దూర ప్రాంతాలకు వేమంతా ఎందుకు వెళ్లాం. ఇల్లు గడవకనే కదా.. తెల్లారుజామున 4:30 గంటలకు లేచి వంటచేసుకొని 7గంటల లోపు పనులకు వెళ్తున్నాం. టైంకు రాక పోతే రైతు పనులకు రానివ్వడు. కానీ వెళ్లక తప్పడం లేదు. ప్రభుత్వం ఉపాధిహామీ పనులు ప్రారంభిస్తే ఇక్కడే పనిచేసుకుంటాం.

– కొమ్మినేని భద్రమ్మ, ముఠామేస్త్రీ, ముష్టికుంట్ల

ఇంకెంతకాలం ప్రజలను మభ్యపెడతారు



మాట్లాడుతున్న జెడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజ్

ఎర్రుపాలెం: ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యవారిగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై అవాకులు చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. 14నెలలు గడుస్తున్నా.. ఒక్క హామీ కూడా వందశాతం పూర్తిచేయలేదన్నారు. రైతుబరోసా వేయకుండా వేశామని మంత్రులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలుచేయాలన్నారు. ఈ నెల 17న కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. అనంతరం మండలంలోని పలు కార్యక్రమాలకు హాజరైయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు కవిత, నాగేశ్వరరావు, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భట్టి పర్యటన



భట్టిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముదిగొండ: మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. మండలంలోని న్యూలక్ష్మీపురంలో చెరుకూరి వెంకట్రామయ్యను, గంధసిరిలో మట్టా జనార్ధన్‌రెడ్డి కుమారుని రిషప్షన్ వేడుక, బాణాపురంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వట్టికూటి వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పాలేరు షుగర్స్ మాజీ చైర్మన్ నరసింగరావు, కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, రమేషబాబు, రమేష్, నాగేశ్వరరావు, దేవేంద్రం తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం'



మాట్లాడుతున్న నర్సింహారావు

సత్తుపల్లిరూరల్: కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో ఏఐటీయూసీ నాయకుడు రామారావు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్మిక సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక చట్టాల వలన.. ఉద్యోగ భద్రత, సమ్మె చేసుకునే హక్కు, 8గంటల పని విధానాలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. బడ్జెట్లో కార్మికులకు మొండిచేయి మిగిలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న కార్మికులకు రూ.10వేలు గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి ఒకటిన ఖమ్మంలో జరిగే బిల్డింగ్ వర్కర్ల యూనియన్ ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలను భవన నిర్మాణ కార్మికులు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షుడు శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు యోబు, పేయింటింగ్ వర్కర్ల యూనియన్ నాయకులు, మధ్యాహ్న కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎంబీబీఎస్ విద్యార్థి మృతి



అఖిల్

కారేపల్లి: మండల పరిధిలోని బీక్యాతండా గ్రామానికి చెందిన, భూపాల్‌పల్లిలో సింగరేణి ఉద్యోగి అయినా వాంకుడోతు హచ్చు కుమారుడు అఖిల్(22) అనారోగ్యంతో మృతి చెందాడు. అఖిల్ ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కాగా.. ఇటీవల అనారోగ్యానికి గురైన అఖిల్ చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి చెందటంతో భీక్యాతండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



దయానంద్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

సత్తుపల్లిటౌన్: ఎంత డబ్బున్నా.. ఎంత చదివినా సేవ చేస్తేనే తృప్తి లభిస్తుందని ఆషా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. సత్తుపల్లిలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంకా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆషా స్వచ్ఛంద సంస్థ ద్వారా నియోజకవర్గంలో 6వేల మందికి ఉచిత కంటి ఆపరేషన్లతోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని.. దీంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నిర్వహకులు మందపాటి ప్రభాకర్‌రెడ్డి, దారా కృష్ణారావు, సింహాద్రి శివశంకర్‌రావు, టి.మురళీధర్‌రెడ్డి, గండ్ర సోమిరెడ్డి, పెనుగొండ రమేష్, తోట రమేష్, భూక్యా ప్రసాద్, మన్నే జవహర్‌రెడ్డి, దాసరి ఉమామహేశ్వరరెడ్డి, శ్యాంబాబు, సతీష్‌కుమార్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓర్పు.. సుస్థిర మార్పు



మాట్లాడుతున్న కొండల్‌రావు

బోనకల్: మార్పుకోసం పోరాడే వారికి ఓర్పు కావాలని అప్పుడే అది సాధ్యమౌతుందని పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండల్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆశయం – ఆచరణ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. టన్నులకొద్ది మాటలకంటే అరఔన్స్ ఆచరణకే ఎక్కువ విలువ ఉంటుందన్నారు. సాధన చేస్తే అలవాటు చేసుకోవడం, మార్చుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. బలవంతం ఎప్పటికీ మార్పు కాదన్నారు. అలవాటు అనేది నేర్పడం, నేర్చుకోవడం కాలమాన పరిస్థితుల వలన ఏర్పడుతుందన్నారు. ప్రతి రోజూ పనులను, ఆలోచనలను రాసుకోవడం రివ్యూ చేసుకోవడం ద్వారా వ్యక్తిగత పని విధానంలో మార్పు తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పిల్లలమర్రి అప్పారావు, తెల్లాకుల శ్రీను, చలమల హరికిషన్‌రావు, జొన్నలగడ్డ సునీత, వెంకటరాజ్యం, అప్పాచారి, బందం శ్రీను, కోటేశ్వరరావు, అజయ్‌కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి పొంగులేటి

మధిర: మధిర పట్టణానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా కుమార్తె సాత్విక వివాహానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు వేమిరెడ్డి పెద్దిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.

ఉపాధ్యాయులకు అండగా యూటీఎఫ్

మధిర: డీఎస్సీ 2008 నూతన ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, సర్వీస్ సంబంధిత విషయాలపై టీఎస్ యూటీఎఫ్ సంఘం అండగా ఉంటుందని యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలీ, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ వినోదరావు తెలిపారు. విధుల్లో చేరబోతున్న నూతన ఉపాధ్యాయులను యూటీఎఫ్ నాయకులు ఆదివారం వారి నివాసాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులు షేక్ రెహమాన్, కృష్ణవేణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వీరయ్య, షేక్ ఇబ్రహీం, చెన్నయ్య, రఫీ, మహేంద్ర కుమార్ ఉన్నారు.

వైద్య శిబిరం విజయవంతం



కొణిజర్ల: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

వైరా: వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యురాలు చీకటి భారవి ఆధ్వర్యంలో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భారవీ, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిధుల కేటాయింపులు పెంచాలన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ పిల్లులమర్రి సుబ్బారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, బొంతు సమతన, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, మాదినేని రజిని, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాద్, హరి వెంకటేశ్వరరావు, కంభంపాటి సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

లింగగూడెంలో..

కొణిజర్ల: మండలంలోని లింగగూడెం గ్రామంలో ఖమ్మం మెట్రోఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఆదివారం నిర్వహించగా.. గ్రామానికి చెందిన ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పలిమెల రమేష్‌బాబు శిబిరాన్ని ప్రారంభించారు. ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పరికల రాముగౌడ్, ఎండీ ఫిజీషియన్ డాక్టర్ జంగం సాయికిరణ్‌లు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, తూము అప్పారావు, స్థానికులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



మధిర: మిర్చి పంటను పరిశీలిస్తున్న సైదులు



తల్లాడ: మాట్లాడుతున్న రమేష్

మధిర/తల్లాడ: మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనీ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాదినేని రమేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు తెలిపారు. ఆదివారం తల్లాడలో రాజబోయిన సైదులు అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల స్థాయి సమావేశంలో రామేష్ పాల్గొన్నారు. అదే విధంగా మధిరలోని మల్లవరం, సిరిపురం తదితర గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించి మిర్చి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. చీడ పీడలను అధిగమించి భారీ పెట్టుబడులతో పండిచిన మిర్చి పంటకు నేడు ధర లేక రైతులు అప్పులపాలు కావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం రైతులు పరిస్థితిపై అధ్యయనం చేయించి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 18న ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ వద్ద జరిగే ఆందోళనకు మిర్చి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కల్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు మందడపు ఉపేంద్ర, కాలసాని కృష్ణ, షేక్ ఉద్దండు సాహెబ్, రంగ, సైదులు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

జమలాపురం ఆలయానికి పాదయాత్ర



పాదయాత్రగా ఆలయానికి వచ్చిన వాకర్స్

మధిర: మహాశివరాత్రి సందర్భంగా కలయిక వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే అన్నదాన కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ.. ఆదివారం జమలాపురం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి ఏటా శివరాత్రి తిరునాళ్లకు వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. మధిరలో శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో ఐదు రోజులు పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని, ఈనెల 26న పండగ రోజు మహా అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్ర చేసిన వారిలో టీవీ రెడ్డి, కాజా శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, వంగూరి గోపి, చిట్యాల శేషు, పబ్బతి జగదీష్, నేరెళ్ల శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, పురుషోత్తం, రవికిరణ్ పాల్గొన్నారు.

రామాలయానికి సీసీ కెమెరాల వితరణ



సీసీ కెమెరాలు అందిస్తున్న దృశ్యం

కల్లూరురూరల్: మండలంలోని చిన్నకోరుకొండిలో గల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయానికి.. గ్రామానికి చెందిన మన్నెం వెంకటేశ్వరరావు కుమారుడు ఆనందకుమార్ – ప్రియాంక దంపతులు రూ.35వేలు విలువగల సీసీ కెమెరాలను వితరణ చేశారు. వాటిని ఆలయ కమిటీకి ఆదివారం వెంకటేశ్వరరావు అందించారు. మన్నెం ఆనంద్‌కుమార్ దంపతులు ప్రస్తుతం అమెరికాలో నివాసముంటున్నారు. కార్యక్రమంలో రామాలయం ధర్మకర్త గుజ్జు పెద్ద పుల్లాదాస్, కుమ్మర రామారావు, చిన్నాల సుబ్బయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయానికి నగదు..



విరాళం అందజేస్తున్న హరివిల్లు కలర్‌ల్యాబ్ నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో మార్చి 9న ప్రతిష్ఠించనున్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి స్థానిక హరివిల్లు కలర్‌ల్యాబ్ నిర్వాహకులు దాసరి సత్యనారాయణ–పద్మ, వెంకటరమణ–బాలాజీ దంపతులు రూ.58,116లు ఆదివారం విరాళంగా అందించారు. అదేవిధంగా నరెడ్ల కృష్ణారెడ్డి, నాగరత్నమ్మ దంపతులు రూ.25,116, మాకరాజు వెంకట పూర్ణచందరాజు, సుబ్బలక్ష్మీ దంపతులు రూ.11,116లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.